నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12

# సద్దుల సంబురం

పల్లెపల్లెనా పూల పులకింత

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు



యాదగిరిగుట్ట పట్టణంలో బతుకమ్మతో ప్రభుత్వ విప్ సునీత



ఆత్మకూర్.ఎంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. గ్రామ కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు సంతోషంగా ఆడిపాడారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మ అంటూ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకుని వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించారు. యాదగిరి గుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

మధ్య పేజీల్లో..



మునుగోడులో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

## 26న మునుగోడుకు గులాబీ దళపతి

### ప్రజా ఆశీర్వాద సభకు రానున్న సీఎం కేసీఆర్

- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల
- భారీగా తరలొచ్చేందుకు జనం సన్నద్ధం

6లో..

ఈ నెల 26వ తేదీన మునుగోడుకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రానున్నారు. మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించనున్నారు. బహిరంగ సభ కోసం పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మునుగోడులోని చౌటుప్పల్ రోడ్డులో బహిరంగ సభ కోసం స్థలం ఎంపిక చేశారు. గతేడాది ఆగస్టు 20న ఉప ఎన్నికల ముందు జరిపిన స్థలంలోనే మరోసారి సభ నిర్వహించనున్నారు. సుమారు 50 వేల మందికి పైగా జనం సభకు తరలివస్తారని అంచనా వేస్తూ అందుకనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక నేతలకు తగు సూచనలు చేశారు. మండలాలు, గ్రామాల వారీగా పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించి సభ విజయవంతం కోసం దిశానిర్దేశం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయడం ద్వారా ఎన్నికలకు ముందే ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసరాలని భావిస్తున్నారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్22(నమస్తే తెలంగాణ)

## సీఎం కేసీఆర్ సభకు ఉప్పెనలా తరలిరావాలి

- ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురవేద్దాం
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- 29న ఆలేరులో జరిగే సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన

వివరాలు 2లో...

## విజయీభవ

### నేడు విజయ దశమి వేడుకలు



- శమీ పూజల్లో పాల్గొననున్న ప్రజలు
- సొంతూళ్లకు పయనమైన పట్టణవాసులు
- పల్లెల్లో పండుగ శోభ

IVలో..